

నేటి నుంచి మే20వ తేదీ వరకు

మామిడి మద్దతు ధర రూ.19

- ఆ తర్వాత తదుపరి ధరను ప్రకటిస్తాం
- రైతులను మోసం చేస్తే కఠిన చర్యలు తప్పవు
- కాల్షియం కార్బొనేట్ వాడితే కఠిన చర్యలు
- విలేకరుల సమావేశంలో కలెక్టర్ వెల్లడి



మామిడి మద్దతు ధరపై మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: మామిడి పంట విషయంలో రైతులు, కొనుగోలుదారులు ఒకమాటపై ఉందామని కలెక్టర్ సగిలి షన్మోహన్ వెల్లడించారు. బుధవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చిత్తూరు జిల్లాలో ముఖ్యమైన పంట, జిల్లాకు గుర్తింపు తెచ్చిన పంట మామిడి అని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు మేలు చేసేందుకు చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు క్షేత్రస్థాయిలో మామిడి పంట సమస్యలను పరిష్కరించి రైతులకు మేలు చేసేందుకు చర్యలు చేపడుతున్నామని అన్నారు. జిల్లా వ్యాప్తంగా మామిడి కోత మొదలైంది కాబట్టి ప్రభుత్వం తరపున రైతులకు పెట్టుబడికి తగ్గ ఫలితం కల్పించేందుకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు.

దశల వారీగా కోత కోయాలి....

రైతులు మామిడి పంటను దశలవారీగా కోత కోయాలని కలెక్టర్ తెలిపారు. గతంలో ఉన్న సమస్యలను బేరీజు చేసుకుని క్షేత్రస్థాయిలో సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు చేపడుతున్నామని అన్నారు. రేటు రాదేమో అని రైతులు భయపడకూడదన్నారు. పండు పక్వానికి వచ్చిన తర్వాత కోత కోయడం వల్ల కొనుగోలుదారులకు, రైతులకు మంచి జరుగుతుందన్నారు.

ర్యాంపుల వద్ద నిరంతరం నిఘా....

జిల్లా వ్యాప్తంగా పలు ర్యాంపుల వద్ద రైతులకు మోసం జరుగుతోందని ఫిర్యాదులు వచ్చాయని కలెక్టర్ అన్నారు. మోసాలను కట్టడి చేసేందుకు ర్యాంపుల వద్ద గట్టి నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పర్యవేక్షణకు ప్రభుత్వ సిబ్బందిని నియమించామన్నారు. అక్కడ పరిశీలించాల్సిన విషయాలపై సిబ్బందికి లీగల్ మెట్రాలజీ అధికారులచే శిక్షణ ఇప్పించామని తెలిపారు. రైతుల నుంచి ఫిర్యాదులు వస్తే ర్యాంపులను సీజ్ చేస్తామని హెచ్చరించారు. మామిడి పండ్లు త్వరగా పక్వానికి వచ్చేందుకు వినియోగించే కాల్షియం కార్బైట్‌ను బ్యాన్ చేయడం జరిగిందన్నారు. ఎక్కడైనా వినియోగిస్తే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

మద్దతు ధర రూ.19..

ఈనెల 10వ తేదీ నుంచి మే 20వ తేదీ వరకు జిల్లాలో మామిడి మద్దతు ధర రూ.19లని కలెక్టర్ ప్రకటించారు. ఆ మద్దతు ధర అన్ని ఫ్యాక్టరీలలో అమలు చేసేలా చర్యలు చేపట్టాలని ఉద్యానవన శాఖాధికారులను ఆదేశించారు. 20వ తేదీ తర్వాత సమావేశం నిర్వహించి తదుపరి మద్దతు ధరను ప్రకటించడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం ప్రకటించిన మద్దతు ధరను రైతులు, కొనుగోలుదారుల సమక్షంలో నిర్ణయించడం జరిగిందని వెల్లడించారు. అనంతరం జిల్లా వ్యవసాయ సలహామండలి ఛైర్మన్ రామచంద్రారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం రైతులకు అండగా ఉంటోందని తెలిపారు. మామిడి కోత కోసేటప్పుడు రైతులు జాగ్రత్తలు పాటించాలని చెప్పారు. జిల్లా వ్యాప్తంగా మామిడి 54,370 హెక్టార్‌లలో (1,36,000 ఎకరాల్లో) సాగు ఉందన్నారు. దాదాపు 68వేల మంది రైతులు మామిడిని సాగు చేస్తున్నట్లు తెలిపారు. వచ్చిన దిగుబడిని మూడు విడతలుగా కోయడం వల్ల కాయలు సైతం 3దశలలో వద్ధి చెందుతాయన్నారు. రైతులందరికీ మేలు కలిగేలా మద్దతు ధరను ప్రకటించడం జరిగిందన్నారు. ఈనెల 11వ తేదీ నుంచి అన్ని డివిజన్‌లలో రైతు భరోసా కేంద్ర సిబ్బందికి మామిడి కోతలపై శిక్షణ కల్పించి, వారి ద్వారా రైతులకు అవగాహన కల్పించేలా జిల్లా యంత్రాంగం చర్యలు చేపడుతోందన్నారు. సమావేశంలో జెడ్పీ సీఈఓ ప్రభాకర్‌రెడ్డి, ఉద్యానవన శాఖ అధికారి మధుసూధన్‌రెడ్డి, పండ్ల పరిశ్రమ సమాఖ్య నాయకులు గోవర్ధన్‌బాబీ, శివకుమార్, రైతులు, రైతు సంఘ నాయకులు పాల్గొన్నారు.

మరింత పటిష్టంగా 'కంటి వెలుగు'




వైద్యాధికారుల సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: క్షేత్రస్థాయి సిబ్బంది అనీమియా గుర్తించిన పిల్లలు విద్యార్థులు గర్భిణీ స్త్రీల విషయంలో అత్యంత జాగ్రత్తగా పరిశీలించాలని, ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమంలో పరిష్కరించుకునేలా చూడాలని జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్ తెలిపారు. బుధవారం సాయంత్రం కలెక్టర్ జిల్లా సచివాలయంలోని సమావేశపు మందిరంలో వైద్య ఆరోగ్యశాఖపై సమీక్ష నిర్వహించారు. జిల్లా అధికారులు ఈ సమీక్షలో పాల్గొనగా క్షేత్రస్థాయి సిబ్బంది ఆయా మండల కార్యాలయాల నుంచి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అనీమియా, స్తంటెడ్, అండర్ వెయిట్ పిల్లల విషయంలో నిర్లక్ష్యం తగదని వారి ఆహారం పట్ల వారి ఆరోగ్యం పరిస్థితుల పట్ల తగిన జాగ్రత్తలు తీసుకొని వారిలో ఉన్న ఆరోగ్య పరిస్థితుల్లో మార్పు తీసుకువచ్చి వారిని సమాజంలో ఎటువంటి ఇబ్బంది లేనివారిగా తీర్చిదిద్దాల్సిన అవసరం వైద్యశాఖ సిబ్బందిపై ఉందని ఆ విధంగా క్షేత్రస్థాయిలో పని చేయాలని అన్నారు. ఈ విధమైన వారిని గుర్తించినప్పుడు వారిపట్ల తీసుకుంటున్న చర్యలు గురించి తెలుసుకోవాలన్నారు. గర్భిణీ స్త్రీల విషయంలో మూడు నెలల నుంచి అత్యంత జాగ్రత్తగా పరిశీలిస్తుండాలని వారిలో మార్పులను చూసి తగినచర్యలు తీసుకునేలా ఉండాలన్నారు. వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక పరీక్షలు కోసం సోమవారం నుంచి ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలన్నారు. అదేవిధంగా పాఠశాలలకు వెళ్లే విద్యార్థులలో అనీమియా ఉన్న వారిని గుర్తించి తగినచర్యలు తీసుకునేందుకు పాఠశాలలు తెరిచిన తర్వాత తగిన ప్రణాళికలను రూపొందించుకోవాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా తక్కువ మంది ఇటువంటి వారు ఉన్నారని వైద్య సిబ్బంది ఎప్పటికప్పుడు వారి ఆరోగ్యం పట్ల తగిన శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమంలో ఎన్నో సమస్యలు పరిష్కారం అవుతున్నాయని ఈ ఆరోగ్య సమస్యల పరిష్కారం కోసం ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని మరింతగా రూపొందించాలని అన్నారు. కంటి వెలుగు కార్యక్రమం కింద చేస్తున్న కార్యక్రమాలు మరింత వేగవంతం చేసి పూర్తి చేయాలన్నారు. గర్భిణుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించడం తోపాటు వారిని అవసరమైతే ఇతర పైస్థాయి ఆసుపత్రులకు తరలించే విషయంలో ఎటువంటి నిర్లక్ష్యం తగదని జిల్లా కలెక్టర్ వైద్యసిబ్బందితో అన్నారు. వివిధ కార్యక్రమాల అమలు క్షేత్రస్థాయిలో అమలవుతున్న తీరు గురించి సంబంధిత సిబ్బందిని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి జి.ప్రకాశం, డాక్టర్ రాజశేఖర్‌రెడ్డి, డాక్టర్ రవిరాజు, డాక్టర్ సుదర్శన్, డాక్టర్ సంధ్య, రమేష్ రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

పాలన సౌలభ్యం కోసమే సచివాలయ వ్యవస్థ

డిప్యూటీ సీఎం నారాయణస్వామి



పద్మాపురంలో ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న డిప్యూటీ సీఎం నారాయణస్వామి

ప్రజాశక్తి-గంగాధర నెల్లూరు: పాలన సౌలభ్యం కోసం తీసుకొచ్చిన గ్రామ సచివాలయ వ్యవస్థ ప్రజలకు ఎంత ఉపయోగకరంగా ఉందని డిప్యూటీ సీఎం నారాయణస్వామి అన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా బుధవారం మండల పరిధిలోని కొండేపల్లె పంచాయతీ పరిధిలో కొండపల్లి, కొండపల్లి దళితవాడ, పోలినాయుడుపల్లి, మారకనత్తం పద్మాపురం గ్రామంలో అధికారులు నాయకులతో కలిసి డిప్యూటీ సీఎం పర్యటించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు అవసరమైన అన్ని సేవలు గ్రామ సచివాలయాల్లో అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. తమ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు నవరత్నాల పేరిట అమలు పరచడంలో జగనన్న ప్రభుత్వం ఆదర్శంగా నిలిచిందన్నారు. తమ ప్రభుత్వంలో కుల, మతాలకు అతీతంగా అన్ని వర్గాలకు సముచిత స్థానం కల్పించి అనేక సంక్షేమ పథకాలు వారి అభివద్ధి కోసం ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ అనిత, కొండేపల్లె సర్పంచ్ గోవింద్‌స్వామి, ఎంపీడీవో శ్రీదేవి, తహసిల్దార్ ఇన్బనాథన్, మండల వైసీపీ కన్వీనర్ పూర్ణచంద్ర రెడ్డి, నేతలు రవీంద్రారెడ్డి, పట్టాభిరెడ్డి, ఏకాంబరం వెంకటరెడ్డి, రమేష్ రెడ్డి, లోకేష్ పాల్గొన్నారు.

రెవెన్యూ సమస్యలపై దృష్టి పెట్టండి : జెసి

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: రెవెన్యూ సమస్యల పరిష్కారంపై సంబంధిత అధికారులు దష్టి సారించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం జిల్లా సచివాలయంలోని సమావేశ మందిరం నుంచి జిల్లా జాయింట్ కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆర్డీఓలు, మండలాల తహశీల్దార్‌లతో రెవెన్యూ సంబంధింత అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఆక్షేపణ కరంగాలేని ప్రభుత్వ భూములలో పూరిగుడిసెలు కప్పుతో ఇటుకగోడలు కలిగి ఉన్న 500 చదరపు గజముల నివాస గహములకు ఆధార్ ఉన్న మహిళా లబ్ధిదారు రిజిస్టర్ దస్తావేజులు, ఆస్తిపన్ను రసీదులు, విద్యుత్ పన్ను రసీదులు, నీటిపన్ను రసీదులు, నివాస గహంనకు సంబంధించి ఏదైనా ధవపత్రంను జతపరిచి సంబంధిత గ్రామ సచివాలయంలో 2023 డిసెంబర్ 31వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. మ్యుటేషన్, ఏపీ సేవా, మీసేవ, స్పందన దరఖాస్తులను నిర్ణీత గడువు లోపల పరిష్కరించాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జగనన్నకు చెబుదాం కార్యక్రమంను ప్రజలకు మరింత మెరుగైన ప్రభుత్వ సేవలు అందించేందుకు ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో డిఆర్ఓ ఎన్.రాజశేఖర్, కలెక్టరేట్ లోని ల్యాండ్ సెక్షన్‌ల సూపరింటెండెంట్ మురళి వెంకటేశ్వర్, అధికారులు పాల్గొన్నారు.

జగనన్న విద్యా కానుక సామగ్రి పరిశీలన

ప్రజాశక్తి - సోమల: మండల కేంద్రమైన సోమల జడ్పీ ఉన్నత పాఠశాలలోని తరగతి గదిలో భద్రపరిచి ఉన్న జగనన్న విద్యా కానుక సామగ్రిని జిల్లా విద్యాశాఖ అధికారి విజయేంద్రరావు బుధవారం పరిశీలించారు. అంతకుముందు మండల విద్యావనరుల కేంద్రంలో పలువురు ఉపాధ్యాయులతో సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు జగనన్న విద్యా కానుక అందేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. నాడు-నేడు పనులను వేగవంతం చేయాలని, రానున్న విద్యా సంవత్సరంలో నూతన విద్యార్థుల చేరికలను సమర్ధవంతంగా నిర్వహించాలని కోరారు. ఈకార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి నిరంజన్ కుమార్, ఎంఆర్‌సి సిబ్బంది అస్లాం, నారాయణ, లావణ్య, సోము, అరుణ పాల్గొన్నారు.



జగనన్న విద్యా కానుక సామగ్రిని పరిశీలిస్తున్న డిఈఓ

సమస్యల పరిష్కారానికి 'జగనన్నకు చెబుదాం'

స్పందన సమస్యల పరిష్కారంలో ప్రతినెలా చిత్తూరు జిల్లా మూడవ స్థానం: కలెక్టర్



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ సగిలి షన్మోహన్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: అధికారులు మరింత బాధ్యతగా ప్రజాసమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ సగిలి షన్మోహన్ తెలిపారు. బుధవారం కలెక్టరేట్‌లో జగనన్నకు చెబుదాం కార్యక్రమం అమలు తీరుపై జెడ్పీ సీఈవో ప్రభాకర్‌రెడ్డితో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం స్పందన, జగనన్నకు చెబుదాం కార్యక్రమాలను ఎంతో ప్రతిష్టాత్మకంగా భావిస్తోందన్నారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో నమోదయ్యే సమస్యలను ఆయా శాఖల అధికారులు వేగవంతంగా పరిష్కరించాలని ఆదేశించారు. స్పందన కార్యక్రమంను మరింత మెరుగ్గా అమలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం జగనన్నకు చెబుదాం కార్యక్రమం అమలు చేస్తోందన్నారు. ఈకార్యక్రమంలో ముఖ్యమంత్రి పేరును చేర్చడం వల్ల జిల్లా యంత్రాంగంపై మరింత బాధ్యత ఏర్పడిందన్నారు. ప్రజలు సమస్యలను, సూచనలను 1902 నెంబర్‌కు కాల్‌చేసి తెలియజేయవచ్చని తెలిపారు. సీఎంఓ పరిధిలో జగనన్నకు చెబుదాం కార్యక్రమం ఫిర్యాదులు పర్యవేక్షిస్తారన్నారు. సీఎంఓ నుంచి పర్యవేక్షణ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమం అమలు జిల్లా, డివిజన్, మండల స్థాయిలో ప్రత్యేక బందాలను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఆ బందాలు క్షేత్రస్థాయిలో సమస్యలను పరిశీలించి పరిష్కరించేలా చర్యలు చేపడుతామన్నారు. స్పందనలో నమోదయ్యే సమస్యల పరిష్కారంలో చిత్తూరు జిల్లా ప్రతినెలా రాష్ట్రస్థాయిలో 3వ స్థానంలో ఉంటోందన్నారు. అర్జీదారులు సంతప్తి చెందేలా సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు.

జగనన్న పాలనలో ఉపాధికి పెద్దపీట


ఎమ్మెల్యే వెంకటేగౌడ



ప్రజాశక్తి-వికోట: రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పాలనలో ఉపాధికి పెద్దపీట వేస్తున్నారని పలమనేరు ఎమ్మెల్యే వెంకటే గౌడ అన్నారు. మండలంలోని బైరుపల్లి సచివాలయం పరిధిలోని మాధకుప్పం, గోవిందపురం, యాదకుంట, తుపాకి చిన్నెపల్లి గ్రామాలలో బుధవారం జడ్పీ ఛైర్మన్ శ్రీనివాసులుతో కలసి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా 363 గహాలను వారు సందర్శించారు. వారు మాట్లాడుతూ రాష్ట్ర విభజన తర్వాత రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగులు 4లక్షల మంది ఉండేవారని, వైఎస్ జగనన్న పాలనా పగ్గాలు చేపట్టిన తర్వాత ప్రభుత్వ ఉద్యోగుల సంఖ్య ఆరు లక్షలు దాటిందన్నారు. వీరికి తోడు మూడు లక్షలకు పైగా కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు అవకాశాలు ఇచ్చారాన్నారు. ఒక్క సచివాలయ వ్యవస్థ ద్వారానే సుమారు 1.30లక్షల మందికి శాశ్వత ఉద్యోగాలు ఇచ్చారని, వైద్య ఆరోగ్యశాఖలో కొత్తగా 49వేల మందికి ఉద్యోగాలు కల్పించారన్నారు. 52వేల మంది ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేశారని, మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రెండు లక్షలకు పైగా ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించామన్నారు. వీటితోపాటు వలసలను అరికట్టేందుకు ఉపాధి హామీ పథకం ద్వారా కూలీలకు పనులు కల్పిస్తున్నామన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి జగనన్న గహాలు పింఛన్లు సచివాలయాల ద్వారా అందించడం జరుగుతుందని జడ్పీ ఛైర్మన్ శ్రీనివాసులు తెలిపారు. ప్రజల నుండి అందిన పలు ఫిర్యాదులను తక్షణం పరిష్కరించాలని సంబంధిత అధికారులను వారు ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపీపీ యువరాజ్, వైస్ ఎంపీపీలు లక్ష్మణ్‌రెడ్డి, తమీంఖాన్, పిఎసిఎస్ ఛైర్మన్ గోపిరెడ్డి, సర్పంచ్ నీలమ్మ ఎంపీటీసీ మురుగేష్, నేతలు ఇంద్రేష్, శంకర్‌రెడ్డి, సుభాష్, నాగరాజు పాల్గొన్నారు.

'ఉన్నతి'తో పరివర్తన జీవనం

నాటుసారా తయారీ మాని స్వయం ఉపాధి




ఉన్నతి పథకం ద్వారా ఆర్థిక సాయం అందిస్తున్న డిప్యూటీ సిఎం (ఫైల్‌ఫోటో)

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: ఒకప్పుడు నాటుసారా తయారు చేయడమే వారికి దినచర్య. దీంతో ఎప్పుడు ఎవ్వరు తమపై దాడిచేసి అరెస్ట్ చేస్తారో అన్న ఆందోళన, నాటుసారా తయారీ చేస్తూ పోలీసులకు పట్టుబడి పలువురు జైలు పాలయ్యారు. దీంతో బిక్కుబిక్కుమంటూ కాలం నెట్టుకొచ్చేవారు. మరోపక్క వీరిపట్ల సమాజం సైతం చిన్నచూపు చూసేది, సమాజంలో గౌరవప్రదంగా బతకాలన్న దానికి అనుగుణంగా ఉపాధి అవకాశాలు వారి దరికి చేరక దుర్భర జీవితాలను గడుపుతూ వచ్చారు. సారా తయారీ, దాని వినియోగం కారణంగా చోటు చేసుకునే అనర్థాల గురించి ఆలోచించక ఇదే వ్యాపారాన్ని కొనసాగిస్తూ వచ్చారు. అయితే వీరిలో 'పరివర్తన' తీసుకొచ్చి సారా తయారీకి స్వస్తి పలికించి, మెరుగైన జీవన వనరులు కల్పించి సమాజంలో గౌరవప్రదంగా బతికే విధంగా తీర్చిదిద్దాలన్న ఆశయానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ప్రభుత్వం నాటుసారా నియంత్రణకు స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో ద్వారా చర్యలు చేపట్టింది. నాటుసారా తయారు చేసే వత్తిని వదిలి సాధారణ జీవితాన్ని గడిపేందుకు వారు సమాజంలో గౌరవంగా జీవించేందుకు అవసరమైన సహాయాన్ని ప్రభుత్వం జిల్లా గ్రామీణాభివద్ధి సంస్థ సహకారంతో ముందడుగు వేస్తోంది. దీంతో వారిలో పరివర్తన వచ్చి నాటుసారా తయారీకి స్వస్తి పలికి డిఆర్‌డిఏ కల్పించిన సదుపాయాలను అందిపుచ్చుకొని సమాజంలో గౌరవప్రదమైన జీవనానికి శ్రీకారం చుట్టారు.

చిత్తూరు జిల్లా కార్వేటినగరం గ్రామపంచాయతీ పరిధిలోని దళితవాడలో పలువురికి నాటుసారా తయారుచేసి అక్రమంగా అమ్ముకుంటూ జీవనాన్ని సాగించేవారు. ఈక్రమంలో ఇదే నియోజకవర్గానికి చెందిన రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఎక్సైజ్ శాఖ మంత్రి కె.నారాయణస్వామి, చిత్తూరు జిల్లా గ్రామీణ అభివద్ధి సంస్థ ప్రాజెక్ట్‌డైరెక్టర్ తులసి పలుమార్లు ఆగ్రామస్తులతో చర్చించి నాటుసారా తయారు చేయడం నేరమని, సారా వినియోగం వల్ల జీవితాలు నాశనం కావడంతో పాటు పిల్లల భవిష్యత్తు అంధకారం అవుతుందన్న అక్షర సత్యాన్ని వారికి వివరించి వారిలో చైతన్యం తీసుకొచ్చారు. అయితే తమకు జీవనోపాధి కల్పిస్తే నాటుసారా తయారీకి స్వస్తి పలుకుతామని చెప్పడంతో డిఆర్డీఏ ద్వారా ఉన్నతి పథకంతో వడ్డీలేని రుణాలు ఇస్తామని, దీంతో చిన్నచిన్న వ్యాపారాలు చేసుకుంటూ జీవితానికి చక్కని బాట వేసుకోవాలని మంత్రితో పాటు డిఆర్డీఏ పిడిలు హామీ ఇవ్వడం జరిగింది. దీంతో పలువురు సారా వ్యాపారాన్ని పక్కనపెట్టి, ప్రభుత్వం అందించే రుణంతో గౌరవప్రదంగా కష్టపడి కుటుంబాలను పోషించుకుంటామని ముందుకు వచ్చారు. ఈ రుణాలను గ్రామస్తులు సద్వినియోగం చేసుకునే విధంగా ముందస్తు ప్రణాళికలు సిద్ధంచేశారు. ఇందులో ఆవులు, మేకలు, గొర్రెలు కొనుగోలు చేసుకుని పలువురు పాడి పరిశ్రమ, తదితర రంగాల్లో రాణిస్తూ చక్కటి జీవితానికి బాట వేసుకున్నారు. కార్వేటినగరం హరిజనవాడకు సంబంధించి 42 కుటుంబాలకు నాటుసారా వత్తి నుంచి బయటపడి అభివద్ధి చెందేందుకు ఉన్నతి పథకం క్రింద ఒక్కొక్క కుటుంబానికి రూ.50 వేలు చొప్పున వడ్డీ లేని రుణాలను డిఆర్‌డిఏ ద్వారా అందజేశారు.

సంతప్తికరంగా జీవిస్తున్నాం..
- హంస, హరిజనవాడ, కార్వేటినగరం




గతంలో దుర్భర జీవితాన్ని గడుపుతూ అనేక కష్టాలు పడ్డామని, నాటుసారా వల్ల జీవితాలు నాశనం అవుతాయన్న విషయాన్ని గ్రహించి కష్టపడి జీవించాలని నిర్ణయించిన తమకు అప్పులు ఇచ్చే వారు కరువయ్యారని, ఇలాంటి పరిస్థితుల్లో డిఆర్డీఏ ద్వారా ఉన్నతి పథకంతో వడ్డీ లేకుండా రూ.50వేలు రుణం ఇవ్వడంతో ఆ డబ్బులతో ఆవు కొనుగోలు చేసి, పాలు అమ్ముకుంటూ సంఘంలో గౌరవంగా జీవిస్తున్నామని కార్వేటినగరం హరిజనవాడ హంస సంతోషం వ్యక్తం చేసింది.

జీవితాన్ని చక్క పెట్టుకున్నాం
- లక్ష్మీకాంతం, హరిజనవాడ, కార్వేటినగరం

జీవితం ఎటుపోతుందో అన్న భయం ఒకవైపు, పిల్లల భవిష్యత్తు దుర్భరం అవుతున్న బాధ మరోవైపు ఉన్న తరణంలో డిఆర్‌డిఏఉన్నతి పథకం మాలాంటి వారి జీవితానికి భరోసా ఇచ్చిందని, ఉన్నత పథకం ద్వారా వడ్డీ లేకుండా ఇచ్చిన రూ.50వేల రుణంతో మేకలు మేపుకుంటూ ప్రశాంతంగా జీవిస్తున్నట్లు కార్వేటినగరం హరిజనవాడ లక్ష్మీకాంతం తెలిపారు.

ప్రభుత్వానికి ధన్యవాదాలు
- లావణ్య, హరిజనవాడ, కార్వేటినగరం




మేము చాలా సంవత్సరాలుగా నాటుసారా కాచే వత్తిని చేసుకుని జీవిస్తున్నామని దీనితో అనేక సమస్యలను ఎదుర్కొన్నామని, ఇలాంటి సమస్య నుంచి బయట పడడానికి ప్రభుత్వం మాకు ఆర్థిక సహాయం అందించగా మేకలు కొనుగోలు చేసుకుని వీటి పెంపకం ద్వారా నా జీవనానికి మార్గాన్ని ఏర్పరచుకున్నామని ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు.

ఉన్నతి ద్వారా ఆర్థిక సహాయం అందించాం
- తులసి, జిల్లా గ్రామీణ అభివద్ధి సంస్థ పిడి



కార్వేటినగరం దళితవాడలోని పేదల కుటుంబంలో మార్పు తీసుకురావాలన్న ఆశయాన్ని నెరవేర్చేందుకు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి నారాయణస్వామి ఆధ్వర్యంలో పలుమార్లు గ్రామస్తులతో చర్చించి నాటుసారా వల్ల కలిగే అనర్థాలు జీవితంలో చోటుచేసుకునే పరిణామాల గురించి వివరించి, వారిని చైతన్యపరిచి కష్టపడి జీవించాలని, ఇందుకు తమ వంతు సహకరిస్తామని చెప్పడంతో, పలువురు సారా వ్యాపారానికి స్వస్తి పలికి ఉపాధి అవకాశాల పట్ల మక్కువ చూపారని, దీంతో రుణాలు మంజూరు చేసి ఆవులు, గొర్రెలు, మేకలు మేపుకుంటూ చక్కటి జీవితానికి నాంది పలికారని జిల్లా గ్రామీణ అభివద్ధి సంస్థ పిడి తులసి తెలిపారు.

ఉన్నతితో మెరుగైన జీవితానికి నాంది : కలెక్టర్



2023- 24 సంవత్సరానికి గాను సంఘం నందు ఎస్సీ, ఎస్టీ, యానాది సభ్యురాలు అర్హత కలిగిన వారికి వారి జీవనోపాధి పెంపొందించుకోవాలనుకునే వారికి చిన్నచిన్న వ్యాపారాలకు కావలసిన ఆర్థిక సహాయం అందించాలని ఉన్నతి పథకం కింద ప్రతి సభ్యురాలికి లక్ష రూపాయలు నుండి 5లక్షల వరకు వడ్డీలేని రుణాలను అందచేయటం జరుగుతోంది. గతంలో ఒక సభ్యురాలుకి రూ.50,000లు రుణాలు మంజూరు చేయడం జరిగింది కానీ ఈ సంవత్సరం ఆ వడ్డీలేని రుణాలు పెంచడం జరిగిందని జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్ తెలిపారు.

వికలాంగులకు త్రిచక్ర వాహనాలు పంపిణీ



త్రిచక్ర వాహనాన్ని పంపిణీ చేస్తున్న మంత్రి రోజా

ప్రజాశక్తి- నగరి: రాష్ట్ర పర్యాటక సంస్కృతి వ్యవహారాల యువజన సర్వీసుల, క్రీడా శాఖ మంత్రి రోజా వికలాంగులకు ట్రైవీలర్ స్కూటీలను బుధవారం పంపిణీ చేశారు. నగరిలోని మంత్రి కార్యాలయంలో జరిగిన ఈకార్యక్రమంలో లబ్ధిదారులకు మంత్రి స్వయంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల అభివృద్ధి సంస్థ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాసులు, సిఆర్‌సి రాజశేఖర్ సంస్థ అధికారులు, ప్రజా ప్రతినిధులు, వైఎస్‌ఆర్‌సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గంగ జాతరలో పాల్గొన్న మంత్రి రోజా

ప్రజాశక్తి- నగరి: మండలంలోని అడవికొత్తూరు గ్రామంలో జరిగిన గంగమ్మ జాతర మహోత్సవంలో మంత్రి ఆర్‌కె.రోజా పాల్గొన్నారు. రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక వ్యవహారాల, యువజన సర్వీసుల క్రీడాశాఖ మంత్రి ఆర్‌కె.రోజా బుధవారం మధ్యాహ్నం నగరి రూరల్ మండలం ఎంపీపీ భార్గవి భాస్కర్ ఆహ్వానం మేరకు అడవికొత్తూరు స్వగ్రామం వైభవంగా నిర్వహిస్తున్న గంగమ్మ తల్లి అమ్మవారి జాతరలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఈసందర్భంగా ఎంపీపీ భార్గవి భాస్కర్ గ్రామస్తులు మంత్రిని గజమాలతో సత్కరించి ఘనస్వాగతం పలికారు. నగరి నియోజకవర్గ ఎంపీపీలు, వైస్ ఎంపీపీలు ఎంపీటీసీలు సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

అమ్మవారి జాతరలో అమరనాథరెడ్డి

గంగవరం: మండలంలోని దండపల్లి పంచాయతీ దిగువ వేమనపల్లిలో బుధవారం జరిగిన ఎల్లమ్మ జాతరకు మాజీ మంత్రి అమరనాథరెడ్డి హాజరయ్యారు. మండల టిడిపి నాయకులతో కలిసి అమ్మవారి ఆలయంలో జరిగిన ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాతర నిర్వాహకులు ఆయనను సన్మానించి అమ్మవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. మండల పార్టీ అధ్యక్షులు సోమశేఖర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి ప్రతాప్‌రెడ్డి, వెంకట్రమణ రెడ్డి, ప్రసాద్ నాయుడు, హరి, సుబ్రహ్మణ్యం, వెంకటేష్, చలపతి, గిరిధర్ గోపాల్, ప్రవీణ్, మురళి పాల్గొన్నారు.

గృహసారథులు, వాలంటీర్లతో
నేడు మంత్రి పెద్దిరెడ్డి సమావేశం

ప్రజాశక్తి- రొంపిచెర్ల: రాష్ట్ర అటవీ, విద్యుత్, గనులశాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి గృహసారథులు, వాలంటీర్లతో నేడు గురువారం సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపీపీ చిచ్చిలి పురుషోత్తం రెడ్డి తెలిపారు. మంత్రి సమావేశంపై ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, గృహ సారథులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ప్రజాప్రతినిధులు, గృహసారథులు, వాలంటీర్లు, సంఘమిత్రలతో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి నాగిరెడ్డి కళ్యాణ మండపంలో సమావేశాన్ని నిర్వహిస్తారని తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టుకొని సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో జెడ్పీటీసీ రెడ్డీశ్వర్ రెడ్డి, మంత్రి పిఎ మునితుకారం, వైస్ ఎంపీపీ విజయ శేఖర్, సింగిల్ విండో అధ్యక్షుడు దేవులపల్లి హరినాథరెడ్డి, డాక్టర్ శ్రీనాథ్, ఎంపీడీవో రాజేంద్ర, ఎంపీటీసీలు రహిమాబీ, సర్పంచులు ఇబ్రహీం ఖాన్, నాగిరెడ్డి, అన్వర్ బాషా, హేమలత, రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

వినాయకపురం ఎస్టీకాలనీలో అధికార గణం

ప్రజాశక్తి-సోమల: మండలం 81చిన్న ఉప్పరపల్లి పంచాయతీ వినాయకపురం ఎస్టీ కాలనీలో బుధవారం మండలంలోని పలు శాఖల అధికారులు ఆధార్ నమోదు క్యాంప్, వైద్యశాఖ ఆధ్వర్యంలో వైద్యశిబిరం, పశువైద్యశాఖచే పశువైద్య శిబిరం నిర్వహించారు. 27కుటుంబాలు కలిగిన గ్రామంలో బుధవారం నలుగురు వృద్ధులకు కొత్త ఆధార్ కార్డులు, 12 మందికి ఆధార్ సవరణలు చేయగా, మిగిలిన వారికి బర్త్ సర్టిఫికెట్ కోసం అన్ని దరఖాస్తులు పూరిచేసి ఆర్టికి అందజేసి వారి ద్వారా వారికి జనన ధ్రువపత్రాలను అందజేసిన అనంతరం ఆధార్ కార్డులు తీసే విధంగా చర్యలు చేపట్టారు. వైద్యాధికారి జయసింహా ఆధ్వర్యంలో గ్రామంలోని అన్ని కుటుంబాల వారికి వైద్యపరీక్షలు నిర్వహించి మందులు, మాత్రలను పంపిణీ చేశారు. పశు వైద్య శాఖ ఆధ్వర్యంలో గొర్రెలు, మేకలు, పశువులకు వైద్యసేవలు అందజేసి మందులు మాత్రలను వాటి యజమానులకు అందజేశారు. కార్యక్రమంలో తహశీల్దార్ శ్యాం ప్రసాదరెడ్డి, ఎంపీడీవో నాగరాజు, కార్యదర్శి జయశంకర్, విఆర్‌ఓ శివ, వాలంటీర్లు, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



ఆధార్ నమోదు ప్రక్రియను పరిశీలిస్తున్న అధికారులు

మైనార్టీలపై ముఖ్యమంత్రి కపట ప్రేమ...!

గాజుల ఖాదర్ బాషా

ప్రజాశక్తి - రామకుప్పం: ఎన్నికలకు ముందు పాదయాత్రలో ముస్లింల సంక్షేమానికి ఎన్నో హామీలు ఇచ్చిన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన వెంటనే వాటిని విస్మరించారని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, కుప్పం నియోజకవర్గ పరిశీలకులు గాజుల ఖాదర్ బాషా ధ్వజమెత్తారు. బుధవారం రామకుప్పం టిడిపి కార్యాలయంలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఎన్నికలకు ముందు ఇస్లామిక్ బ్యాంక్ ఏర్పాటు చేసి వడ్డీలేని రుణాలు అందజేస్తామని ప్రకటించిన సీఎం ఇప్పటివరకు ఎంతమందికి రుణాలు ఇచ్చారో చెప్పాలని ప్రశ్నించారు. వక్ఫ్ ఆస్తులను వైసిపి నేతలు, గుండాలు ఆక్రమిస్తుంటే చోద్యం చూస్తున్నారని ఆరోపించారు. మక్కాకు వెళ్లిన ముస్లింలపై 85 వేల రూపాయలు అదనపు భారం మోపారన్నారు. అదేవిధంగా మసీదుల మరమ్మతులకు చిల్లిగవ్వ కూడా ఇవ్వలేదని ఆరోపించారు. గతంలో చంద్రబాబు మసీదుల మరమ్మతులకు, షాదీ ఖానాల నిర్మాణాలకు విరివిగా రుణాలు, రంజాన్ పర్వదినాన మసీదుల సుందరీకురణ నిధులు ఇచ్చారన్నారు. మైనారిటీలకు ప్రత్యేక సబ్‌ప్లాన్ ఏర్పాటు చేస్తామని జగన్ మోసం చేశారన్నారు. వైసిపి నేతల ఆగడాలకు ఎంతో మంది ముస్లింలు ఆత్మహత్యలకు పాల్పడుతున్న జగన్ ఎందుకు పట్టించుకోవడం లేదన్నారు. రామకుప్పం మండలం గెర్నిపల్లిలో ఈద్గా స్థలాన్ని ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకుని స్థలాన్ని పరిరక్షించాలన్నారు. స్పందించకపోతే తాము పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామన్నారు. జగన్ కపట ప్రేమను గుర్తించిన ముస్లింలు రాను ఎన్నికల్లో వైసిపిని నామరూపాలు లేకుండా చేస్తారన్నారు. సమావేశంలో నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షుడు జాకీర్, టిడిపి మండల అధ్యక్షుడు ఆనంద రెడ్డి, మాజీ ఎంపీపీ ఆంజనేయరెడ్డి, సలాంసాబ్, చంద్రశేఖర్, రఘు, మురళి, మహమ్మద్ రఫీ, ఆదిల్, హాఫీజ్, సాదిక్, నిసార్, చాన్బాష తదితరులు పాల్గొన్నారు.



భూసార పరీక్షలపై రైతులకు అవగాహన



రైతులకు అవగాహన కల్పిస్తున్న వ్యవసాయాధికారులు

ప్రజాశక్తి -పెద్దపంజాణి: రైతులు పంటలు పండించే ముందు భూమి సారవంతంగా అవడానికి భూసారాన్ని పరిరక్షించే పద్ధతులపై రైతులు అవగాహన చేసుకోవాలని కోగిలేరు సర్పంచ్ రమేష్ బాబు అన్నారు. బుధవారం కోగిలేరు ఆర్‌బికె కార్యాలయంలో వేరుశనగ విత్తనాల నాణ్యతను రైతులతో కలసి సర్పంచ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పంటలు వేసే ముందు భూసార పరీక్షలు చేసుకోవాలని, పంట నాణ్యత దిగుబడుల కోసం రైతు భరోసా కేంద్రంలో జనుము విత్తనాలు అందుబాటులో ఉన్నాయని కావలసిన రైతులు తమ ఆధార్ కార్డు, భూమి పాసుబుక్ తీసుకొని వచ్చి విత్తనాలు తీసుకోవాలని అన్నారు. మార్కెట్లో 10కేజీల బ్యాగు ధర రూ.940లు ఉండగా ప్రభుత్వం రైతులకు 50 శాతం సబ్సిడీ ద్వారా రూ.420లకే విత్తనాలను అందిస్తుందని తెలిపారు. సచివాలయ సిరికల్చర్ అధికారి నరేష్ మాట్లాడుతూ రైతులు పచ్చిరొట్ట పంటలపై దష్టి సారించాలని, పంటల సాగుకు ముందుగా పచ్చిరొట్ట పంటలను సాగుచేసి పంట వేసిన 35 నుండి 40 రోజులల్లో పూత దశలో భూమిలో కలియదున్నాలని అన్నారు. దీని వలన నత్రజని, ఆమ్లజని కూడా వేర్లకు అందిస్తుందని, దీని వాడకం వలన 15 నుండి 20 శాతం పంట దిగుబడి పెరుగుతుందని అన్నారు. ఒక ఎకరాకు జనుము 8 నుండి 10కేజీల విత్తనం అవసరం అవుతుందని, ఒక ఎకరాకు జనుము పంట వలన 10 నుండి 15 టన్నులు ఎరువు భూమికి లభిస్తుందన్నారు. భూమిసారం పెరగడమే కాకుండా నేల స్థితిగతులలో మార్పు వస్తుందన్నారు. జీలుగు, జనుము, పిల్లిపేసర వంటి పంటలను పచ్చిరొట్ట ఎరువులుగా పెంచుకోవచ్చన్నారు. పచ్చిరొట్టి ఎరువుల వలన భూమిలో పంటలకు దిగుబడినిచ్చే సూక్ష్మజీవులు విస్తారంగా అభివద్ధి చెందుతాయని, భూసార పరిరక్షణను కాపాడుకోవచ్చని సూచించారు. అలాగే త్వరలో రైతులకు వేరుసెనగ విత్తనాలను కూడా ప్రభుత్వం నిర్ణయించిన ధరకు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.రైతులు ఈఅవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ పరందామ, కార్యదర్శి గణపతి, సచివాలయ వెల్ఫేర్ అధికారి నజీర్ బాషా, నాయకులు సుబ్బన్న, కిట్టప్ప, వాలంటీర్ శంకర్ పాల్గొన్నారు.

గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరం

ప్రజాశక్తి- సోమల: మండల కేంద్రమైన సోమల గ్రంథాలయంలో బుధవారం వేసవి విజ్ఞాన శిబిరం కార్యక్రమంలో భాగంగా పలువురు విద్యార్థులు గ్రంథాలయానికి వచ్చి పుస్తక పఠనం చేశారు. గ్రంథాలయ అధికారి రామకష్ణ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశానుసారం వేసవి విజ్ఞాన శిబిరాలను నిర్వహిస్తున్నామని ఇందులో భాగంగా విద్యార్థులు ప్రతిరోజు గ్రంథాలయానికి వచ్చి పుస్తకపఠనం చేసి తమ విజ్ఞానాన్ని పెంపొందించుకుంటున్నారని తెలిపారు. బుధవారం విద్యార్థులకు పాటల పోటీలు కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు వారికి వచ్చిన పాటలతో పోటీలను నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు.

వేసవి శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి : ఎంఈఓ



కార్వేటినగరంలో ఎంఈఓ

కార్వేటినగరం: గ్రంథాలయాల్లో జరుగుతున్న వేసవి శిక్షణను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని తమ సామర్థ్యాలను పెంచుకోవాలని మండల విద్యాశాఖ అధికారి ఎం.విజయకుమార్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని గ్రంథాలయంలో జరుగుతున్న వేసవి శిక్షణా కార్యక్రమాన్ని ఎంఈవో సందర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రంథాలయాల్లో విద్యనభ్యసించిన వారు ఎందరో ఉన్నత స్థాయిలో ఉంటున్నారని గుర్తు చేశారు. గ్రంథాలయాల్లో అన్ని రకాలైన గ్రంధాలు, పుస్తకాలు. అందుబాటులో ఉంటాయని వీటిని విద్యార్థులు వేసవిసెలవుల్లో చక్కగా వినియోగించుకోవాలని అన్నారు. ఆర్కేఎస్సార్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పలువురు పాల్గొన్నారు.

పిల్లలు పోటీతత్వాన్ని అలవర్చుకోవాలి

పెద్దపంజాణి: పిల్లలు చిన్న వయసు నుంచే అన్ని రంగాల్లో పోటీ తత్వాన్ని ఎదుర్కొని విజయం సాధించాలని మాజీ ఎంపీటీసీ వైకాపా జిల్లా కార్యదర్శి తమ్మిరెడ్డి అన్నారు. బుధవారం రాజుపల్లి గ్రామంలోని ఎస్‌పిఎం చర్చ్ బందం ఆధ్వర్యంలో పాఠశాల పిల్లలకు వేసవిసెలవులు కావడంతో పిల్లలకు ఆటలు, పాటలు, నీతికథలలో, పోటీలు నిర్వహించారు. అనంతరం ఆటల పోటీలలో గెలుపొందిన పిల్లలకు జిల్లా కార్యదర్శి తమ్మిరెడ్డి ఆధ్వర్యంలో బహుమతులు ప్రధానం చేశారు. పాస్టర్ నరేష్ శామ్యూల్, మాదనంపల్లి రాజేంద్ర, మురళి పాల్గొన్నారు.



పెద్దపంజాణిలో..

స్టాంప్ డ్యూటీ చెల్లింపు తప్పనిసరి

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: చిత్తూరు, తిరుపతి జిల్లాలలోని అన్నీ సబ్‌రిజిస్ట్రారు కార్యాలయాల పరిధిలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంచే అనుమతింపబడిన స్టిక్ హోల్డింగ్ కాంపిటీషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ తమ ఆధీకత కేంద్రాలలో ఈ -స్టాంప్ పేపర్లను మంజూరుతో పాటు స్టాంప్ డ్యూటీ చెల్లింపులు స్వీకరించి ఆధీకత రశీదు మంజూరు చేయుచున్నారు. ప్రస్తుతం అమలులో వున్న నాన్ జూడిషియల్ స్టాంప్ పేపర్ల స్థానంలో ఈ స్టాంఫ్ పేపర్లను ఉపయోగించవచ్చును. చిత్తూరు డిప్యూటీ ఇన్స్పెక్టర్ జనరల్, రిజిస్ట్రేషను స్టాంపులశాఖ గిరిబాబు బుధవారం స్థానిక జిల్లా రిజిస్ట్రేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలిపారు. గిరిబాబు మాట్లాడుతూ ప్రస్తుతము స్టిక్ హోలిడింగ్ కాంపిటీషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ వారు చిత్తూర్ జిల్లా పరిధిలో 46 ఆధీకత కేంద్రాలు తిరుపతి జిల్లా పరిధిలో 48 ఆధీకత కేంద్రాలలో స్టాంపు మంజూరు చేయుచున్నారని తెలిపారు. ప్రజాసౌలభ్యం కొరకు వారు మరిన్ని కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈకేంద్రాలలో మంజూరు చేసిన ఈస్టాంప్ పేపర్లను దస్తావేజు రిజిస్ట్రేషను నిమిత్తము వినియోగించుకోవచ్చును. ఈ కేద్రాలలో ప్రజలు స్టాంప్ డ్యూటీ కూడా చెల్లించి రశీదు పొంది దస్తావేజుతో పాటు సబ్‌రిజిస్ట్రారు కార్యాలయాలలో దాఖలు చేయవచ్చును. కావున ప్రజలకు సులభతరమైన, సత్వర, పారదర్శక సేవలు అందించడంలో భాగంగా ఏర్పాటు చేయబడిన ఈసదుపాయాన్ని ప్రజలందరూ వినియోగించుకోవలసినదిగా రిజిస్ట్రేషను, స్టాంపులశాఖ తరపున కోరుతున్నట్లు తెలిపారు. చిత్తూరు, తిరుపతి జిల్లాలలో విస్తరించిన అన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలలో ప్రజల ఉపయోగార్థం నాన్ జుడీషియల్ స్టాంప్ పేపర్లు అందుబాటులో ఉన్నాయన్నారు. నాన్ జుడీషియల్ స్టాంపుల కత్రిమ కొరత సష్టించినా, అధిక ధరలకు అమ్మినా కఠినచర్యలు ఉంటాయన్నారు. నాన్ జుడీషియల్ స్టాంపుల అందుబాటు విషయమై ఏలాంటి వదంతులనూ, ప్రచారాలనూ ప్రజలు విశ్వసించవద్దని, ఏదైనా సమాచారం కొరకు నేరుగా ఆయా జిల్లాల జిల్లా రిజిస్ట్రార్లను సంప్రదించవచ్చని తెలిపారు.

కోడి పందేల స్థావరాలపై దాడులు



కోడి పందెం రాయుళ్లను అరెస్టు చేసి చూపుతున్న ఎస్ఐ

ప్రజాశక్తి- వెదురుకుప్పం: మండల పరిధిలో కోడిపందేల స్థావరంపై బుధవారం పోలీసుల దాడి చేసి నలుగురిని అరెస్టు చేసినట్లు ఎస్ఐ లోకేష్ తెలిపారు. ఎస్ఐ మాట్లాడుతూ మండలంలోని పచ్చికాపల్లం పంచాయతీ ఎర్రగుంట అటవీ ప్రాంతంలో కోడిపందేలు జరుగుతున్నట్లు సమాచారం అందడంతో తమ సిబ్బందితో కలిసి ఎస్సై లోకేష్ దాడి చేశారు. పందేలు నిర్వహిస్తున్న నలుగురిని అరెస్టు చేయగా మిగిలిన వారు పరారీలో ఉన్నట్లు తెలిపారు. వారి కోసం కూడా ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. అలాగే వారి నుంచి ఒక కారు, 12 ద్విచక్రవాహనాలు, రూ.2వేలు నగదు, రూ.1.5లక్షలు విలువ చేసే పందెం కోళ్లు, 4 సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

వయోవృద్ధుల హక్కులు కాపాడాలి


ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్:

తల్లిదండ్రులు, వయోవద్ధుల పోషణ కోసం ప్రవేశపెట్టిన చట్టం-2007 ఎంతగానో ఉపయోగపడుతుందని జిల్లా న్యాయసేవా సంస్థ కార్యదర్శి ఐ.కరుణకుమార్ తెలిపారు. న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బుధవారం నాడు కలెక్టరేట్‌లోని జిల్లా రెవెన్యూ అధికారి వారి సమావేశ మందిరంలో వద్ధులకు సంబంధించి వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కార్యదర్శి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వద్ధులు కావడం జరుగుతుందని, వారి రక్షణ కోసం అనేక చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. న్యాయవ్యవస్థ కూడా ఈ విషయంలో శ్రద్ధ తీసుకొని వయోవద్ధుల కోసం చట్టం తీసుకురావడం జరిగిందన్నారు. ఈ చట్టప్రకారం వయోవద్ధుల హక్కులకు భంగం కలగకుండా చూడాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉందని అన్నారు. ఈసందర్భంగా విభిన్న ప్రతిభా వంతులు, వయోవద్ధుల శాఖ అధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లాలో 1,44,244 మందికి నెలకు ఒక్కొక్కరికి రూ.2750 లు చొప్పున వద్ధాప్య పింఛన్ ఇవ్వడం జరుగుతుందని సమస్యల పరిష్కారం కోసం ఆర్డీవో స్థాయిలో జరిగే సమావేశంలో జిల్లా కలెక్టర్ స్థాయిలో జరిగే అప్పిలేట్ సమావేశంలో కూడా తగు నిర్ణయాలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. పలు స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి అనేక మందిని ఆదుకుంటున్నాయని వయోవద్ధులకు వద్ధాశ్రమాలలో 1575 మందికి సేవలు లభిస్తున్నాయని అన్నారు. డిసిహెచ్‌ఎస్ నాయక్ మాట్లాడుతూ ఆరోగ్యపరంగా వారి సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని ఆరోగ్యపరంగా సమస్యలు ఎదుర్కొంటున్న వారికి నూతనంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఫ్యామిలీ డాక్టర్ విధానం ద్వారా ప్రతి ఇంటికివెళ్లి వారికి అత్యున్నత వైద్యం అందించడంతోపాటు మందులు కూడా ఉచితంగానే ఇవ్వడం జరుగుతుందని దీనికి కావాల్సిన పరీక్షలు ఉచితంగా చేయడం జరుగుతోందని తెలిపారు.

శ్మశానవాటిలో వసతులు కల్పించాలి : సిపిఐ

ప్రజాశక్తి- నగరి: నగరి శ్మశాన వాటికలో మౌలిక వసతులు కల్పించాలని సిపిఐ నగరి నియోజకవర్గ కార్యదర్శి కోదండయ్య డిమాండ్ చేశారు. బుధవారం నగరి మున్సిపాలిటీ పట్టణంలోని శ్మశాన వాటికను బాగుచేసి మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని సిపిఐ ఆధ్వర్యంలో పట్టణ నాయకుల బాషా అధ్యక్షతన నిరసన కార్యక్రమం నిర్వహించారు. కోదండయ్య మాట్లాడుతూ శ్మశాన వాటికలో దహనక్రియలు చేసేటప్పుడు అక్కడ వసతులు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, మౌలిక వసతులు కల్పించాలని అనేకసార్లు మున్సిపల్ అధికారుల దష్టికి తీసుకెళ్లినా సమస్య పరిష్కారం కాలేదన్నారు. ఇప్పటికైనా అధికారులు శ్మశానవాటికలో మౌలిక వసతులను తక్షణమే ఏర్పాటు చేయాలని లేనిపక్షంలో మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ సమస్య పరిష్కారానికి స్థానిక ఎమ్మెల్యే, మంత్రి ఆర్‌కే రోజా చొరవచూపాలని కోరారు. పట్టణ కార్యదర్శి వేలన్, బాషా, దాముదెడ్డి, శేఖర్, మురళి, అయ్యప్ప పాల్గొన్నారు.

వీధిలైట్లు మరమ్మతులు చేయండి



ప్రజాశక్తి- బైరెడ్డిపల్లి: మండల కేంద్రంలోని గాంధీరోడ్డులో ఉన్న వీధిలైట్లు మరమ్మతులకు గురైయ్యాయి. దీంతో చాలా రోజులుగా స్థానికులు చిమ్మచీకటిలో అవస్థలు పడుతున్నారు. ఈ సమస్యపై వాటంటీర్లు ద్వారా అధికారులకు తెలియజేసినా పట్టించుకోవడం లేదని ప్రజలు తెలుపుతున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి వీధిలైట్లు మరమ్మతులు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

సంక్షిప్త వార్తలు

మురుగునీటి కాలువ శుభ్రం



ప్రజాశక్తి -సోమల: మండలంలోని మేజర్ పంచాయతీ కేంద్రమైన కందూరు బలిజవీధిలో మురుగునీటి కాలువలు చెత్తాచెదారంతో నిండిపోయింది. దీంతో ఆ ప్రాంత ప్రజలకు తీవ్రఇబ్బందిగా మారడంతో స్పందించిన సర్పంచ్ బాష మసూద్ పంచాయతీ కార్మికుల చేత జెసిబి సహాయంతో మురుగునీటి కాలువలో చెత్తను తొలగించి పరిశుభ్రం చేయించారు. గ్రామంలో ప్రజలు పంచాయతీ కార్మికులు తమ ఇండ్ల వద్దకు వచ్చినప్పుడు తడి, పొడి చెత్తను వేర్వేరుగా వారికి అందజేస్తే గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవచ్చునని తెలిపారు. కాలువలలో ఎక్కడపడితే అక్కడ చెత్తాచెదారాన్ని వేయడం వలన కాలువల్లో వ్యర్థాలు పేరుకుపోయి కాలువలు పూడిపోయే ప్రమాదం ఉందన్నారు. మహబూబ్ బాషా, వెంకటస్వామి, పంచాయితీ కార్యదర్శి పాల్గొన్నారు.

వికసించిన మే పుష్పాలు

ప్రజాశక్తి -సోమల: ఏడాదికి ఒకసారి మే నెలలో వికసించే మే పుష్పాలు పెద్దఉప్పరపల్లి గ్రామానికి చెందిన ఉమ్మిటి వేణుగోపాల్ ఇంట వికసించాయి. ఎంతోకాలంగా తమ ఇంటి ఆవరణంలో రెండు మొక్కలు నాటి వాటిని ఇష్టంగా పెంచుకుంటూ వచ్చారు. ఈ క్రమంలో బుధవారం ఉదయం మే పుష్పాలు వికసించడంతో చుట్టుపక్కల ప్రజలు ఆ పుష్పాలను చూసేందుకు తరలివచ్చారు.

మహాభారత యజ్ఞంలో
ఆకట్టుకున్న హిడింబాసుర వధ


ప్రజాశక్తి -సోమల: మండల కేంద్రమైన సోమల పంచాయతీలోని భారతం మిట్టలో గత నాలుగు రోజులుగా నిర్వహిస్తున్న మహాభారత యజ్ఞంలో భాగంగా పగటిపూట నిర్వహిస్తున్న హరికథా కాలక్షేపంలో బుధవారం హిడింబాసుర వధ ఆకట్టుకుంది. మధ్యాహ్నం రెండు గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు హరికథా భాగవతారిణి జోత్స్న కథా గానం చేయగా తబలా దమరేష్, వయోలిన్ చంద్ర ప్రసాద్, హార్మోనియం కుప్పు స్వామి కళాకారులు హరికథ గానానికి వాయిద్య సహకారాన్ని అందజేస్తున్నారు. హరికథా కాలక్షేపాన్ని వద్ధులు మహిళలు అధిక సంఖ్యలో హాజరై శ్రద్ధగా ఆలకిస్తున్నారు.

సంజీవమ్మ మృతికి భాను ప్రకాష్ సంతాపం

ప్రజాశక్తి- నగరి: నగరి మున్సిపాలిటి పరిధిలోని కీళపట్టు బీసీకాలనీకి చెందిన సంజీవమ్మ బుధవారం మరణించారు. ఈ విషయం తెలిసినగరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ గాలి భాను ప్రకాష్ మతురాలి మతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించి సంతాపం తెలిపారు. వారి కుటుంబ సభ్యులను కలిసి ఓదార్చారు.

వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పల్లవి



ప్రజాశక్తి- ఎస్ఆర్‌పురం: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్ అనే కార్యక్రమం గ్రామీణ ప్రాంత ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని డాక్టర్ పల్లవి అన్నారు. బుధవారం మండలంలోని ఎస్ఆర్‌పురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని పద్మాపురం గ్రామంలో ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్ ద్వారా గ్రామప్రజలకు అంగన్వాడీ కేంద్రంలో వైద్యసేవలు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది, తదితరులు ఉన్నారు.

భక్తులకు ఇక్కట్లు

ప్రజాశక్తి-తిరుచానూరు: స్థానిక శ్రీ పద్మావతి అమ్మవారి దర్శనానికి వ్యయ ప్రయాసలకు ఓర్చి సుదూర ప్రాంతాల నుంచి భక్తులు తండోపతండాలుగా వస్తారు. ఎంతో మహిమాన్విత గల అమ్మ వారిని భక్తులు ప్రశాంతంగా దర్శనం చేసుకోవాలనుకుంటారు. అమ్మవారి దర్శనం కోసం పాత పోలీస్ స్టేషన్ నుంచి 4వ నెంబర్ గేట్ నుంచి భక్తులు దర్శనం చేసుకోవడానికి ప్రధానమైన మార్గం ఒకటి ఉన్నది. ఈ మార్గాన్ని భక్తులు విరివిగా వినియోగిస్తూ ఉంటారు. టిటిడి వారు కూడా అక్కడి నుంచే క్యూలైన్లు ఏర్పాటు చేశారు. టీటీడీ వారి కళ్యాణ కట్ట అక్కడే ఉంది. ఈ క్రమంలో ఒక ప్రైవేట్ హోటల్ వారు తిరుచానూరు పంచాయతీ ఆదాయానికి గండికొట్టే విధంగా అక్రమంగా నీళ్ల పైపులైనుకు వారి సొంత అక్రమ కనెక్షన్ ఏర్పాటు చేసుకున్నారు. పంచాయతీ బిల్ కలెక్టర్ ఈ విషయమై హోటల్ వారిని సంప్రదించగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. పంచాయతీ వారికి చెల్లించాల్సిన షాప్ లైసెన్స్ పన్నులను ఎగరకొట్టడమే కాక టిటిడి వారు వేస్తున్న క్యూ లైన్లను సైతం వారికి అనుకూలంగా మార్చుకునే ప్రయత్నం చేస్తున్నారని స్థానిక చిరు హొటళు వారు వ్యతిరేకత వ్యక్తం చేస్తున్నారు. చిరు హొటళ్ళు వారు తమ గోడును వార్డ్ మెంబర్ మునీంద్రా రాయల్, ఎం.పి.టి.సి చంద్ర శేఖర్ రెడ్డి వెళ్లబోసుకున్నారు. వారు త్వరిత గతిన ఈ సమస్యను పరిష్కరిస్తామని అన్నారు.

సిపిఎస్ విధానాన్ని రద్దు చేయండి

ప్రజాశక్తి-వెంకటగిరి

సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని తిరుపతిజిల్లా సిపిఎస్ జిల్లా అధ్యక్షులు రేగంటి దేవానంద్ తెలిపారు. బుధవారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో ఎదుట ఒక్క రోజు శాంతియుత నిరాహారదీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సిపిఎస్ రద్దు కోరుతూ పాత పెంక్షన్ విధానమును అమలు చేయాలని అనేక ప్రభుత్వాలను వేడుకున్నారు. జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి రాగానే వారం రోజుల్లో పాతపెన్షన్ కొనసాగిస్తామని హామి ఇచ్చి నేటికి అమలు చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక్క రోజు శాంతియుత నిరాహారదీక్షకు అన్ని ఉద్యోగ , ఉపాధ్యాయ సంఘాలు కలిసికట్టుగా తమ సంఘీభావం తెలపడం హర్షించతగ్గ విషమన్నారు. పాత పెన్షన్ విధానం తెస్తామని మాట ఇచ్చిన ప్రభుత్వం తమ మాట నిలబెట్టుకోవాలని ప్రభుత్వాన్ని అభ్యర్థించారు. ఈదీక్షల్లో వెంకటగిరి తాత్కాలిక తాలూకా కమిటీకి అధ్యక్షులుగా యం.డి.సలీం, కార్యదర్శిగా ఎస్.సురేష్‌గా కమిటీ సభ్యులుగా ఏ.ప్రకాష్‌రావు, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.